వాస్తవాలు పలుకు
DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 12-06-2026

# సామాజిక చైతన్యానికి 'ఇది మన హక్కు' వేదిక!!

- డిజిటల్ మీడియా రంగంలో మరో మైలురాయి
- అట్టహాసంగా 'ఇది మన హక్కు' 2వవార్షికోత్సవ వేడుకలు



4



## డీడీ 9 కథనానికి స్పందించిన

# జీహెచ్ఎంసీ అధికారులు

సర్కిల్ పరిధిలోని జాగిర్ 121, 122,123 డివిజన్లలో పారిశుధ్య సమస్యలు, డ్రైనేజీల దుస్థితిపై డీడీ 9లో ప్రచురితం అయిన వార్త కథనానికి జీహెచ్ ఎంసీ అధికారులు స్పందించారు. డ్రైనేజీ క్లీనింగ్ వాహనాలకు వెంటనే మరమ్మతు చేయడంతో పాటు అదనపు నూతన యంత్రాలను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

ఇటీవల దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతంలో పూర్తిగా జామ్ అయిన మ్యాన్ హోల్స్,డ్రైనేజీలను అధికారులు ప్రత్యేకంగా శుభ్రం చేయించి ప్రజలకు ఉపశమనం కల్పించారు. సమస్యలపై అధికారులు వెంటనే స్పందించడం అభినందనీయమని బిఆర్ ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ వార్డు సభ్యుడు మన్నే నవీన్ ముదిరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

రాజేంద్రనగర్,జూన్ 11 డిడి 9 వార్త

2

డ్రైనేజీ వాహనాలకు మరమ్మతులు షురూ - కొత్త యంత్రాలు కొనుగోలుకు హామీ

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్న డిడి 9 వార్త పత్రికకు నవీన్ ముదిరాజ్ ధన్యవాదాలు



3

## కెసిఆర్ గారిని మళ్ళీ ముఖ్యమంత్రిని చెయ్యాలి

- పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా పని చెయ్యాలి
- సభ్యత్వ నమోదు ప్రక్రియ విజయవంతం చెయ్యాలి
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..



4

## అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టడమే నా ధ్యేయం






# డీడీ 9 కథనానికి స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు

- **డ్రైనేజీ వాహనాలకు మరమ్మతులు షురూ - కొత్త యంత్రాలు కొనుగోలుకు హామీ**
- **సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్న డిడి 9 వార్త పత్రికకు**
- **నవీన్ ముదిరాజ్ ధన్యవాదాలు**

**రాజేంద్రనగర్,జూన్ 11 డిడి 9 వార్త**

సర్కిల్ పరిధిలోని జాగిర్ 121, 122,123 డివిజన్లలో పారిశుధ్య సమస్యలు, డ్రైనేజీల దుస్థితిపై డీడీ 9లో ప్రచురితం అయిన వార్త కథనానికి జీహెచ్ఎంసీ అధికారులు స్పందించారు. డ్రైనేజీ క్లీనింగ్ వాహనాలకు వెంటనే మరమ్మతు చేయడంతో పాటు అదనపు నూతన యంత్రాలను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇటీవల దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతంలో పూర్తిగా జామ్ అయిన మ్యాన్‌హోల్స్,డ్రైనేజీలను అధికారులు ప్రత్యేకంగా శుభ్రం చేయించి ప్రజలకు ఉపశమనం కల్పించారు. సమస్యలపై అధికారులు వెంటనే స్పందించడం అభినందనీయమని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ వార్డు సభ్యుడు మన్నే నవీన్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, డ్రైనేజీలు పొంగిపొర్లే పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వార్త కథనాలు రాసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి




కాసుల వేటలో ఉన్న శ్రద్ధ కష్టాలు తీర్చడంలో ఏది?

పరిష్కారం అయ్యే విధంగా ప్రత్యేక చొరవ చూపిన"డిడి 9 వార్త"పత్రికకు అలాగే స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులకు నవీన్ ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ విలేజ్ అధ్యక్షుడు సామెల్, మాజీ వార్డు సభ్యులు రాములు యాదవ్, జావిద్ బేగ్,రాజు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో 42 రోజుల పాటు నిర్విరామంగా మజ్జిగ పంపిణీ

- **దాతలకు ఘన సన్మానం చేసిన నాయకులు**

**బోనకల్,జూన్11,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం 42వ రోజుతో విజయవంతంగా ముగిసింది.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మే 1వ తేదీన ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, కార్మికులు, ప్రజలకు చల్లని మజ్జిగ అందించి దాహార్తిని తీర్చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు,సంఘ సభ్యులు,స్వచ్ఛంద సేవకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.42 రోజుల పాటు నిరంతరంగా మంచినీటి పంపిణీ చేపట్టిన కొణతాలపల్లి నాగేశ్వరరావు - కృష్ణవేణి దంపతులను ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.



వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి వివిధ వర్గాల ప్రజలు, దాతలు విశేషంగా స్పందించడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన ప్రతి దాత సేవాభావాన్ని కొనియాడారు. అనంతరం ఈ మహత్తర కార్యక్రమాన్ని ముందుండి నడిపించి విజయవంతం చేసిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావును సంఘ నాయకులు శాలువా కప్పి,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమం చివరి రోజు కీర్తిశేషులు బానోతు గణేష్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మజ్జిగ ఖర్చులు భరించారు.

**మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయం**

బోనకల్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరంతరంగా నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయమని సీపీఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు ,మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రతిరోజూ ప్రయాణికులు, కార్మికులు, రైతులు మరియు సాధారణ ప్రజలకు ఉచితంగా మజ్జిగ అందించడం గొప్ప మానవతా సేవ అని కొనియాడారు. సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమానికి సహకరించడం హర్షణీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు పరస్పర సహకార భావనను బలోపేతం చేస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు, దాతలు, స్వచ్ఛంద సేవకులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ప్రజా సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు,సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు.



# సివిల్ డిపార్ట్మెంట్ లో కార్మికుల కు పంపు ఆపరేటర్ ప్రమోషన్ లెటర్ లు పంపిణీ చేసిన యాజమాన్యం.

**డిడి9వార్త / రామగుండం జూన్ 12:**

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ లో యాక్టింగ్ పంప్ ఆపరేటర్లు గా గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఏడుగురికి యాజమాన్యం పంప్ ఆపరేటర్ ప్రమోషన్ ఆర్డర్ కాపీలను సివిల్ డిపార్ట్మెంట్ డిజిఎం వరప్రసాద్ మరియు ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగ శ్రీను, డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు బిట్టి వెంకటేశ్వర్లు, నాయకులు బొల్లి శ్రీనివాస్, మిడి వెల్లి రవీందర్, టి.లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు

**జనగామ, జూన్ 11 (డీడీ 9 వార్త) బ్యూరో**

జనగామ జిల్లా రాజకీయాల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) తన బలాన్ని మరింత విస్తరించుకుంటోంది. జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు టీఆర్పీలో చేరారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బీసీ,



ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అగ్రవర్ణాల రాజకీయ ఆధిపత్యాన్ని అంతం చేసి, అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అందించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.రాష్ట్ర సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్న బహుజన వర్గాలకే రాజకీయ అధికారం దక్కాలని, అదే నిజమైన సామాజిక న్యాయమని పేర్కొన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు ఐక్యంగా నిలిస్తే తెలంగాణ రాజకీయాల్లో గుణాత్మక మార్పు సాధ్యమవుతుందని అన్నారు. జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందం మాట్లాడుతూ జూలై 5న భువనగిరిలో నిర్వహించనున్న “రాజ్యాధికార సమరభేరి” సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనగామ జిల్లా నుంచి 10 వేల మందిని సభకు తరలించే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. సభ విజయవంతం కోసం మండలాల వారీగా ఇంచార్జీలను నియమించి, ప్రజల సమీకరణ, ప్రచారం, రవాణా ఏర్పాట్లపై నాయకులకు బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పలువురు నాయకులకు ఈ సందర్భంగా నియామక పత్రాలు అందజేశారు. రాజ్యాధికార సాధన లక్ష్యంగా ప్రతి గ్రామానికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని నాయకత్వం పిలుపునిచ్చింది. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# విభేధాలు లేకుండా కలిసి పని చేసి కెసిఆర్ గారిని మళ్ళీ ముఖ్యమంత్రిని చెయ్యాలి

- **పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా పని చెయ్యాలి**
- **సభ్యత్వ నమోదు ప్రక్రియ విజయవంతం చెయ్యాలి**
- **మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..**

**అశ్వరావుపేట:జూన్ 11(డిడి 9వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు నేడు మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అశ్వారావుపేట(మండలం), వినాయకపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉప్పు కొండ లక్ష్మీ దంపతుల కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. వనపర్తి వెంకన్నబాబు(లేటు) లక్ష్మీ దంపతుల కుమార్తె ఓణీల అలంకరణ వేడుక ఇటీవలే జరగగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆశీర్వదించారు. మద్దాల వెంకటేష్ గారి ఆరోగ్య పరిస్థితి బాలేమందున వారిని పరామర్శించారు. వేల్పుల కిషోర్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. వినాయకపురం ప్రముఖ ముఖ్య నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు నివాసానికి మరియు కన్నమ్మ గారి నివాసానికి వెళ్లి ఆత్మీయంగా మాట్లాడారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విబేధాలు లేకుండా కలిసి పని చేసి కెసిఆర్ గారిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని. పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా పని చెయ్యాలని.రేపు జరగబోయే సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చెయ్యాలని.కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ తప్పక గుర్తిస్తుందని కంటికి రెప్పల కాపాడుకునే బాధ్యత తనదని పేర్కొన్నారు. జమ్మిగూడెం(గ్రామం)లో కోలా వెంకటేశ్వరరావు మాణిక్యం దంపతుల మనవరాలి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ZPTC జూపల్లి రమణారావు,మాజీ MPP జల్లిపల్లి శ్రీరామమూర్తి,మోహన్ రెడ్డి ,కాసాని చంద్ర మోహన్,సంక ప్రసాద్,మాజీ మండల BRS పార్టీ అధ్యక్షులు వెంకన్న బాబు,మాజీ సర్పంచ్ యువ నాయకుడు నారం రాజ్ శేఖర్,జమ్మిగూడెం సర్పంచ్ మిద్దిన వెంకట లక్ష్మి , కొండయ్య ,రాములు ,కొనకళ్ళ శ్రీనివాస్ రావు, తుంపాటి రమేష్ ,మారయ్య ,వంశీ ,నాగు తదితరులు పార్టీనాయకులు పాల్గొన్నారు.







# వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ముగింపు

- **ముఖ్య అతిధిగ ఆర్ జి -1 జి ఏం లలిత్ కుమార్.**

**డిడి9వార్త / రామగుండం జూన్ 12:**

వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ముగింపు పిల్లలకు సర్టిఫికెట్ల ప్రదానం కరీంనగర్: హెచ్ సి ఏ , కరీంనగర్ జిల్లా కే డి సి ఏ,ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ క్యాంప్ ముగింపు కార్యక్రమం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్ జి 1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఆయనతో పాటు ఆర్ జి 1 సేవా సమితి అధ్యక్షురాలు అనిత , కే డి సి ఏ,ఉపాధ్యక్షులు ఎన్. మురళీధర్ రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జీఎం డి లలిత్ కుమార్ మాట్లాడుతూ "పిల్లలకు క్రమశిక్షణ, ఆరోగ్యం చాలా ముఖ్యం. స్పోర్ట్స్ ఆడడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, మైండ్ సెట్ కూడా చాలా చురుకుగా పనిచేస్తుంది. చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో ఒక భాగం చేసుకోవాలి" అని తెలిపారు. క్రికెట్ అంటే కేవలం బ్యాట్, బాల్ ఆట కాదు. ఇది టీమ్ వర్క్, సమయపాలన, గెలుపోటములను సమానంగా స్వీకరించడం నేర్పుతుంది. మైదానంలో చూపించే క్రమశిక్షణ జీవితంలో ప్రతి రంగంలో ఉపయోగపడుతుంది. పెద్దలను గౌరవించడం, రూల్స్ పాటించడం, కష్టపడి సాధన చేయడం ఇవన్నీ క్రికెట్ ద్వారా పిల్లలు నేర్చుకుంటారు అని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న మెళకువలను వృధా చేయకుండా, ప్రతిరోజూ సాధన చేస్తూ ఇంకా ముందుకు వెళ్లాలని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని పిల్లలకు సూచించారు. క్రికెట్ లో రాణించాలంటే ఫిట్‌నెస్, డెడికేషన్, పట్టుదల చాలా అవసరం అని తెలిపారు.

అనంతరం జీఎం చేతుల మీదుగా క్యాంప్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలను అందజేశారు. సర్టిఫికెట్ అందుకున్న చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

చివరగా ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన హెచ్ సి ఏ,కే డి సి ఏ,సభ్యులకు, కోచ్‌లకు, తల్లిదండ్రులకు జీఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ శిక్షణ శిబిరంలో నిర్వాహకులు డి కిరణ్ కుమార్, శిక్షకులు సురేష్, శేఖర్, రవికుమార్, శ్రీనాథ్ క్రీడాకారులు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లుట్లలో ఎన్ఆర్‌జీఎస్ నిధులతో రోడ్డు పనులకు శ్రీకారం

లింగాలఘన్‌పూర్ మండలం నెల్లుట్ల గ్రామంలోని 5, 6 వార్డుల్లో ఎన్ఆర్‌జీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణానికి ముందస్తుగా రోడ్డు చదును చేసే పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ పాల్గొని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు బొజ్జం సునీత ప్రభాకర్, కాలనీ ప్రజలు ఇస్తపురం శ్రీనివాస్, చాగంటి శ్రీనివాస్, ఏదునూరి యాదగిరి ,



వెంకటేష్, మిడతపల్లి నరసయ్య, గ్రామ పంచాయతీ కరాబర్ చెరుకు అజయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.



# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై పుట్ట మధు వ్యాఖ్యలు ఖండించిన లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్


**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 12:**

నిన్న గోదావరిఖనిలో ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై అవాకులు చవాకులు పేలిన పుట్ట మధు నాలుక అదుపులో పెట్టుకోవాలని కొప్పుల శంకర్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని ఏక వచనంతో సంబోధించిన పుట్ట మధు ముందు సంస్కారం నేర్చుకోవాలని సూచించారు. పుట్ట మధు హయాంలోనే లాయర్ దంపతుల హత్య జరిగిందని గుర్తు చేశారు. పట్టపగలే నడి రోడ్డు మీద లాయర్ దంపతుల హత్యకేసు కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పుట్ట మధు మంథనిలో శాంతి భద్రతల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని చెప్పుకొచ్చారు. పుట్ట మధు హయాంలోనే రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 జీవించే హక్కుకు భంగం కలిగిందని విమర్శించారు. హత్యా రాజకీయాలకు కేరాఫ్ పుట్ట మధు అని మండిపడ్డారు. హత్యలు, బెదిరింపులు, సెటిల్మెంట్లు, భూకబ్జాలే పుట్ట మధు చరిత్ర అన్నారు. ఒక గొప్ప విజన్ తో పనిచేస్తున్న ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మచ్చ లేని నాయకుడు ఆయన చలువ వల్లనే ఈ రోజు అటు మంథని ప్రాంతం గానీ ఇటు రాష్ట్రం గానీ శాంతి భద్రతలతో ఉందని సుభిక్షంగా వర్ధిల్లుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్, పొయ్యిల సాగర్, నరేష్, రవి కుమార్, వంశీ పాల్గొన్నారు.







# అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టడమే నా ధ్యేయం -శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ...

- **హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మరియు రాష్ట్ర మంత్రులను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కేటాయింపు అంశాన్ని ప్రస్తావించారు ..**

**అశ్వారావుపేట:జూన్ 11(డిడి 9వార్త)**

డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క గారిని కలిసి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ కీలక అభివృద్ధి పనులకు, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించాలని కోరారు.

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క గారిని కలిసి ఏజెన్సీ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం మరియు గ్రామీణ ప్రగతి నిధుల మంజూరుకై విజ్ఞప్తి చేశారు.

గౌరవ మంత్రి శ్రీ అజహరుద్దీన్ గారిని కలిసి నియోజకవర్గ యువత కోసం క్రీడా మైదానాల (స్టేడియం) ఏర్పాటు, క్రీడా మౌలిక సదుపాయాల కల్పన మరియు మైనారిటీ సంక్షేమ నిధులపై చర్చించారు అంతరం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు హైదరాబాద్ లోని తెలంగాణ సెక్రటేరియట్ నందు అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్య బాధితుల నుంచి స్వీకరించిన ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) దరఖాస్తులను ఆ విభాగంలో సంబంధిత అధికారులకు అందజేశారు నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్న తరుణంలో ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయంతో పాటు నిమ్స్ ఆసుపత్రిలో విలువైన వైద్యం ఉచితంగా అందిస్తున్నట్టు పేర్కొన్నారు ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యత అని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు...

# సామాజిక చైతన్యానికి 'ఇది మన హక్కు' వేదిక!!

- **డిజిటల్ మీడియా రంగంలో మరో మైలురాయి**
- **అట్టహాసంగా 'ఇది మన హక్కు' 2వవార్షికోత్సవ వేడుకలు**
- **డిజిటల్ మీడియా సమాజంలో కీలక పాత్ర పోషించాలి**
- **మేయర్ మహంకాళి స్వామి**




**పెద్దపల్లి బ్యూరో, జూన్ 11 (డిడి9 వార్త):**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజాపక్షాన నిలుస్తూ, నిరంతరం ప్రజల గొంతుకను వినిపిస్తున్న 'ఇది మన హక్కు' డిజిటల్ మీడియా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు నగరంలో అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, ఇతర ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సమాజంలో డిజిటల్ మీడియా పాత్ర ఎంతో కీలకమైనదని, కేవలం రెండేళ్ల స్వల్ప కాలంలోనే 'ఇది మన హక్కు' ప్రజల హృదయాల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకుందని అభినందించారు. ముఖ్యంగా పత్రిక ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ వడ్డకొండ వెన్నెల మహేందర్ పట్టుదలను, నిరంతర శ్రమను, సామాజిక బాధ్యతాయుతమైన ఆయన కృషిని ముఖ్య అతిథులు, వక్తలు ముక్తకంఠంతో కొనియాడారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ, నిజాయితీ గల జర్నలిజానికి వెన్నెల మహేందర్ నిదర్శనంగా నిలిచారని మేయర్ ప్రశంసించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సమాజంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న పలువురు ప్రజాప్రతినిధులను, రాజకీయ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథి అయిన మేయర్ మహంకాళి స్వామికి వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించి, ఘనంగా సన్మానించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ మహత్కార్యక్రమంలో ప్రముఖ నాయకులు బొంతల రాజేష్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు గట్ల రమేష్, మేకల సమ్మయ్య యాదవ్, ధూళికట్ట సతీష్, మడిపెల్లి మల్లేష్ విజయ, కల్వల రంజిత్, మహమ్మద్ ఆసిఫ్ పాషా, బెంద్రం రాజి రెడ్డి, డేవిడ్ రాజ్, సిరి శెట్టి సతీష్, అభిలాష్, కటుకు ప్రవీణ్, అబ్బాస్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ముచ్చకుర్తి రమేష్ తదితరులు పాల్గొని పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రామగుండం ఎరువుల కర్మాగారం హెచ్ఆర్ మేనేజర్ ప్రతినిధి వెంకట్ రెడ్డి కూడా పాల్గొని సంస్థ తరుపున శుభాకాంక్షలు అందజేశారు. పత్రికా రంగంలో 'ఇది మన హక్కు' డిజిటల్ మీడియా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిరుపేదల, పీడితుల పక్షాన నిలవాలని అతిథులంతా ఆకాంక్షించారు. మొత్తానికి ఈ ద్వితీయ వార్షికోత్సవ వేడుక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖుల సమక్షంలో అట్టహాసంగా ముగిసింది..









# ప్రజలకు మెరుగైన సేవలు అందిచండి: కాంగ్రెస్ నాయకులు

- **నూతన ఎస్సైనీ కలిసిన గోవిందాపురం(ఏ) గ్రామ కాంగ్రెస్ నాయకులు**

**బోనకల్,జూన్11,(డీడీ9 వార్త):**

మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మాచీనేని రవినీ గోవిందాపురం(ఏ) గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సై రవిని శాలువాతో సన్మానించి, తమ పూర్తి సహకారం అందిస్తామని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

ఎస్సైను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ నాయకుడు భాగం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ వడ్డెబోయిన ఉపేంద్ర, సతీష్, ఇస్రం వినోద్, బుష్పోగు తిరుపతిరావు, వడ్డెబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీఐఏలో ఓవర్‌స్టే ఛార్జీలపై డ్రైవర్ల ఆందోళన

**హైదరాబాద్ జూన్11(డిడి 9 వార్త) బ్యూరో**

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్జీఐఏ)లో ఇటీవల అమలు చేసిన 8 నిమిషాల ఉచిత డ్రాప్‌ఆఫ్ పరిమితి, అనంతరం విధిస్తున్న ఓవర్‌స్టే ఛార్జీలను తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) తీవ్రంగా వ్యతిరేకించింది. ఎయిర్‌పోర్ట్ ర్యాంపుల వద్ద ట్రాఫిక్ రద్దీ, ప్రయాణికుల లగేజీ నిర్వహణలో జాప్యం, వృద్ధులు, దివ్యాంగులకు సహాయం చేయాల్సిన పరిస్థితులు, నెట్‌వర్క్ సమస్యలను పరిగణనలోకి తీసుకోకుండా ఈ నిబంధన అమలు చేయడం డ్రైవర్లకు అన్యాయమని యూనియన్ పేర్కొంది.

ప్రస్తుతం 8 నిమిషాలకు మించి నిలిచే వాహనాలపై రూ.250 నుంచి రూ.500 వరకు జరిమానాలు విధిస్తున్నారని, ఇది ఇప్పటికే పెరుగుతున్న ఇంధన వ్యయాలు, తక్కువ ఆదాయం, గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓలా, ఉబెర్, రాపిడో డ్రైవర్లపై అదనపు భారంగా మారిందని తెలిపింది.

ఎయిర్‌పోర్ట్ ట్రాఫిక్ నిర్వహణ లోపాలు, ఆపరేషనల్ సమస్యల కారణంగా ఏర్పడే ఆలస్యాలకు డ్రైవర్లను బాధ్యులను చేస్తూ జరిమానాలు విధించడం సమంజసం కాదని యూనియన్ అభిప్రాయపడింది. డ్రాప్‌ఆఫ్‌కు కనీసం 10 నుంచి 15 నిమిషాల ఉచిత సమయం కల్పించాలని, ఓవర్‌స్టే ఛార్జీలను పునః సమీక్షించి తగ్గించాలని, ర్యాంపుల వద్ద ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచాలని డిమాండ్ చేసింది.

డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను ఎయిర్‌పోర్ట్ అధికారులు పట్టించుకోకపోతే ఎయిర్‌పోర్ట్ ట్రిప్‌ల బహిష్కరణపై ఆలోచించాల్సి వస్తుందని టీజీపీడబ్ల్యూయూ హెచ్చరించింది. డ్రైవర్లు, ప్రయాణికులపై అన్యాయమైన జరిమానాల భారం మోపడం తగదని, సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, పౌర సమాజ సంస్థలు జోక్యం చేసుకోవాలని యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలాహుద్దీన్ కోరారు.




# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి: ఎంపీ కడియం కావ్య

**జనగామ జూన్ 11(డిడి 9 వార్త ) బ్యూరో**

- బాలకృష్ణన్ కమిషన్ సానుకూల సిఫారసులు చేయాలని విజ్ఞప్తి.. ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) హోదా కల్పించేలా రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ కాస్ట్స్ ఆర్డర్ 1950లోని పేరా 3ను తొలగించాలని తాను జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్‌ను కోరినట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. గతంలో కాకా కాలేల్కర్ కమిషన్, రంగనాథ్ మిశ్రా కమిషన్ సహా పలు కమిషన్లు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని సిఫారసు చేశాయని గుర్తు చేశారు. ఆ నివేదికలను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుత కమిషన్ కూడా సానుకూల సిఫారసులు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. మతం మారినంత మాత్రాన సామాజిక వివక్ష తొలగిపోదని, రాజ్యాంగం కల్పించిన సమాన హక్కుల ప్రకారం దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా, రిజర్వేషన్లు, రాజ్యాంగ పరిరక్షణలు కల్పించడం సామాజిక న్యాయానికి అనుగుణమని ఆమె అభిప్రాయపడ్డారు. ఇదే సందర్భంగా తెలంగాణలో జూన్ 25 నుంచి చేపట్టనున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపి సమర్పించాలని, లేకపోతే ఓటర్ల జాబితాలో పేరు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. తుది జాబితా వెలువడిన తర్వాత తదుపరి ఎన్నికల వరకు అదే అమల్లో ఉంటుందని, అందువల్ల ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అన్ని వర్గాలకు సమాన న్యాయం జరగాలని, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి ప్రజాస్వామ్య వ్యవస్థ బాధ్యత అని డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

# ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- **పహారా గోడ లేక విద్యార్థులకు ప్రమాద ముప్పు**
- **తాగునీరు,బల్లలు, మరుగుదొడ్ల సౌకర్యాల కొరత**

**రాజేంద్రనగర్, జూన్ 11 డిడి 9 వార్త**

ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని,విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ కోరారు. గురువారం పాఠశాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాఠశాలకు పహారా గోడ లేకపోవడంతో విద్యార్థులు రహదారిపైకి వెళ్లే పరిస్థితులు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత కోసం వెంటనే పహారీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు.పాఠశాలలో తాగునీటి సమస్య,తరగతి గదుల్లో సరిపడా బల్లలు లేకపోవడం,మరుగుదొడ్ల సౌకర్యాలు సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు పలుమార్లు పాఠశాలను సందర్శించినప్పటికీ సమస్యల పరిష్కారంలో పురోగతి కనిపించకపోవడం విచారకరమన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా నాయకుడు విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







# భూగర్భ డ్రైనేజీ పనులు జరుగుతుంటే విమర్శలు చేయడం హాస్యాస్పదం

- **బుర్ర సాగర్ గౌడ్**
- **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో రూ.4 కోట్లతో డ్రైనేజీ పనులు**
- **స్థానిక సమస్యలపై అవగాహన లేకుండా కార్తీక్ రెడ్డి ఆరోపణలు**
- **ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలి**

**రాజేంద్రనగర్,జూన్ 11 డిడి 9 వార్త**

బండ్లగూడ జాగిర్ డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ పనులు శరవేగంగా కొనసాగుతున్నప్పటికీ పనులు జరగడం లేదంటూ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్ గౌడ్ మండిపడ్డారు.స్థానిక సమస్యలపై కనీస అవగాహన లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

వైష్ణవి ఓవైసిస్,నుంచి మూసీ వరకు రూ.4 కోట్ల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఉన్న సమయంలోనే డిసెంబర్ నెలలో రూ.2 కోట్ల నిధులతో ఈ పనులను ప్రారంభించామని గుర్తు చేశారు. అనంతరం పనుల పరిధి పెరగడంతో అదనపు నిధుల అవసరం ఏర్పడగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ స్వయంగా పనులను పరిశీలించి మరిన్ని నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారని చెప్పారు.దీంతో అప్పటి జోనల్ కమిషనర్ మరో రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయగా ప్రస్తుతం మొత్తం రూ.4 కోట్లతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు.పనులు కొనసాగుతున్న విషయం తెలిసినా తెలియనట్టుగా కార్తీక్ రెడ్డి డ్రైనేజీ సమస్యపై విమర్శలు చేయడం రాజకీయ దివాలా కోరుతనానికి నిదర్శనమన్నారు.గురువారం వైష్ణవి ఓవైసిస్ ప్రాంతంలో డ్రైనేజీ సమస్యను ప్రస్తావిస్తూ కార్తీక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వాస్తవాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే ముందు సంబంధిత అధికారులను, స్థానిక ప్రజలను సంప్రదించి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,బండ్లగూడ జాగిర్ ప్రాంతంలో ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రోడ్లు, డ్రైనేజీలు,తాగునీరు, పారిశుధ్యంతో పాటు అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారని బుర్ర సాగర్ గౌడ్ అన్నారు.ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.గత రెండేళ్లుగా ప్రజల సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజా సమస్యలపై ప్రేమ చూపిస్తున్నట్లు నటిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, ఇలాంటి రాజకీయ ఆరోపణలను నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.



## ఇంటర్ బెటర్‌మెంట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన ఎలగనమోని చరణ్ రాజ్

- కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేటకు చెందిన విద్యార్థి ప్రతిభకు ప్రశంసలు




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త( జూన్11):::

కేశంపేట మండలం ఎక్లాస్ఖాన్‌పేట గ్రామానికి చెందిన ఎలగనమోని చరణ్ రాజ్ ఇంటర్మీడియట్ బెటర్‌మెంట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చాడు. గ్రామానికి చెందిన న్యాయవాది (జర్నలిస్ట్) వై. శేఖర్ యాదవ్, విజయలక్ష్మి దంపతుల కుమారుడైన చరణ్ రాజ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. గతంలో జరిగిన పరీక్షల్లో 465 మార్కులు సాధించిన చరణ్ రాజ్, బెటర్‌మెంట్ పరీక్షల ద్వారా మరో మూడు మార్కులు పెంచుకుని 468 మార్కులు సాధించడం విశేషం. చరణ్ రాజ్ కృషి, పట్టుదలతో ఈ ఘనత సాధించినందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,జర్నలిస్ట్ లు గ్రామస్థులు, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# సంకల్ప దీక్షలో నెగ్గిన స్టూడెంట్స్!!

- ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో స్టేట్ మార్క్స్
- ఎంపీసీలో 468, 467 మార్కులతో సంచలనం
- పిల్లల ఉజ్వల భవిష్యత్తు కళాశాల ఆస్తి
- డైరెక్టర్ అండ్ చైర్మన్ డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల





పెద్దపల్లి బ్యూరో, జూన్ 11 (డిడి9 వార్త):

అక్షరాల వెనుక అలుపెరగని శ్రమ ఉంటే, ఆశయాల వెనుక అంకితభావం తోడైతే విజయం ఎంతటి మహోన్నత శిఖరాన్నైనా దాసోహం అంటుందని నిరూపిస్తూ, ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల మరోసారి విజయ దుందుభి మోగించి చరిత్రను తిరగరాసింది. ఓటమి అనేది ముగింపు కాదు, అది మరింత బలమైన పునరాగమనానికి పునాది అని చాటుతూ, నిన్నటి నిరాశను నేటి అద్భుత విజయాలుగా మార్చిన విద్యార్థుల కళ్లలోని ఆనందం, తల్లిదండ్రుల గుండెల్లోని గర్వం ఈ రోజు అక్షర రూపం దాల్చాయి. కేవలం మార్కుల వేటలోనే కాదు, ప్రతి విద్యార్థిలోని ఆత్మవిశ్వాసాన్ని మేల్కొలిపి, గురువుశిష్యుల బంధానికి సరికొత్త అర్థాన్ని ఇస్తూ సాగిన ఈ ప్రయాణంలో రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో కళాశాల కీర్తి కిరీటం దిగంతాలకు వ్యాపించింది. ప్రతిభకు పేదరికం గానీ, కాలం గానీ అడ్డుకాదని నిరూపిస్తూ ఎంపిసి విభాగంలో వైశాలి 468, ప్రేమ్ సాయి 467 మార్కులతో విద్యార్థులు సంచలనం సృష్టించగా, బైపిసి విభాగంలో 436, 430 మార్కులతో మెడికల్ కలల వైపు అడుగులు వేశారు, అలాగే సిఈసి విభాగంలో ఏకంగా 491 మార్కుల ప్రభంజనంతో వాణిజ్య రంగ శిఖరాన విజయపతాకాన్ని ఎగురవేశారు. శూన్యం నుంచి నక్షత్రాల వైపు సాగిన ఈ ప్రయాణంలో ప్రతి విద్యార్థిని ఒక విజేతగా తీర్చిదిద్దిన అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణ, రాత్రింబవళ్లు తమ పిల్లల భవిష్యత్తు కోసం తపించిన తల్లిదండ్రుల త్యాగాలు ఈ అద్భుత మార్కుల్లో ప్రతిబింబిస్తున్నాయి. ఈ చారిత్రాత్మక విజయం కేవలం ఒక విద్యాసంస్థ సాధించిన ఘనత మాత్రమే కాదు, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన యువతరం ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి, సంక్షోభాన్ని సైతం సంకల్పంగా మార్చుకుని ఇంతటి అద్భుతమైన రాష్ట్రస్థాయి ర్యాంకులను సొంతం చేసుకున్న కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల నవతరం ఆశాకిరణాలకు, భవిష్యత్ విజేతలకు హృదయపూర్వక అభినందనల మందార మాలలు తెలిపారు డైరెక్టర్ అండ్ చైర్మన్ డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల, ప్రిన్సిపల్ వెంకన్న, కళాశాల లెక్చరర్లు.

# రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు సాధించాలి

- పంటల మార్పిడి, సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

గోవిందరావుపేట, జూన్ 11(డి డి 9వార్త)

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు సాధించాలని, పంటల మార్పిడి సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం గోవిందరావుపేట మండలం సోమలగడ్డ క్రాస్ వద్ద పీఎస్ఆర్ గార్డెన్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటల మార్పిడి విధానం, నూతన వంగడాల వినియోగం, ఎరువుల వినియోగాన్ని తగ్గించే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే శాస్త్రీయ సాగు విధానాలు, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా మంత్రి,సీతక్క మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు సంప్రదాయ సాగుతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, పంటల మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ సాగులో అధిక రసాయనాలు ఉపయోగిస్తే అనేక అనర్థాలకు దారితీస్తుంది సేంద్రియ వ్యవసాయాలతో ఆరోగ్యకర జీవనం సాధ్యపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, రైతు రుణమాఫీ ద్వారా రూ.21 వేల కోట్లను విడుదల చేసి దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు.రైతు భరోసాతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని, రైతుల పంటను కొనుగోలు చేయడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ములుగు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరిస్తుండటం సంతోషకరమని పేర్కొన్నారు. జిల్లాలో తొలి దశలో ప్రారంభమైన ఆయిల్ పామ్ సాగు ప్రస్తుతం వేలాది ఎకరాలకు విస్తరించిందని, తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం అందించే పంటగా రైతులు దీనిని స్వీకరించాలని సూచించారు. పోడు, బీడు భూముల్లో కూడా ఆయిల్ పామ్‌తో పాటు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలను సాగు చేసి ఆదాయం పెంచుకోవాలని కోరారు. వ్యవసాయ భూములు ఉన్నప్పటికీ పట్టాలు లేని రైతులకు కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోలు వంటి అంశాల్లో ఎలాంటి వివక్ష లేకుండా రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం ద్వారా ఖర్చులు తగ్గించడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను సాగు చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంలో మెగా రైతు మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, నూతన సాగు పద్ధతులను రైతులకు చేరువ చేయడం ద్వారా వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. వ్యవసాయ ఉత్తమ రైతులను రాష్ట్ర మంత్రి సీతక్క,ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సన్మానించి అభినందించారు. రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం పీఎస్ఆర్ గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయానికి సంబంధించిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సీతక్క, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తో కలిసి సందర్శించారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, మత్స్య, అనుబంధ రంగాలకు సంబంధించిన ప్రదర్శనలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన వరి నాటు యంత్రాన్ని మంత్రి సీతక్క స్వయంగా నడిపి దాని పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్,ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు,జిల్లా అధికారులు ,ములుగు,ఏటూరు నాగారం ఆత్మ కమిటీ చైర్మన్లు రవీందర్ రెడ్డి,కర్ల అరుణ, చల్వాయి,గోవిందరావు పేట గ్రామాల సర్పంచ్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ఖని ప్రెస్ క్లబ్ లో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో

# ఐలయ్య యాదవ్ సంతాప సభ

**డిడి9వార్త / రామగుండం జూన్ 12:**



గురువారం రోజున శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో కీర్తిశేషులు గ్రూపు ఐలయ్య యాదవ్ సంతాప సభను నిర్వహించడం జరిగింది సభ అధ్యక్షులు మేకల శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మేకల సమయం యాదవ్ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ కార్మిక నాయకుడు అంబటి నరేష్ యాదవ్ సంగం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిమెండే లింగయ్య యాదవ్ సీరియల్ సీనియర్ నాయకులు జిల్లా గుంపుల ఓదెల యాదవ్, హాజరై వారు మాట్లాడుతూ... గోపు ఐలయ్య యాదవ్ సమాజసేవలో తనదైన శైలిలో ఆపదలో అన్నా వెళితే భుజం తట్టి చేయూత అందించిన గొప్ప వ్యక్తి అని, రామగుండం పరిశ్రమ ప్రాంతమే కాక వివిధ గ్రామ ప్రజలకు యాదవ సంఘం నిర్మాణముకు ఆటో డ్రైవర్లకు కుల సభ్యులకు వినాయక మండపాలకు అంతేకాక అన్ని రంగాలలో ఉన్న ఆయన ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించిన వ్యక్తి అని కల్మషం లేని నిస్వార్థ రాజకీయ జీవితం గడిపాడని రాజకీయంలో తనకంటూ ప్రత్యేకత చాటుకున్న గొప్ప వ్యక్తి అని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి అని పలువురు కొనియాడారు. అనంతరం ఐలయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు వారి ఆశయ సాధన కోసం యాదవ కుల బంధువులు రాజకీయ శక్తిగా ఎదగాలని సూచించారు. ఈ వేదిక నుండి వారి కుటుంబ సభ్యులకు ,ప్రడాగసానుభూతిని తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.ఈకార్యక్రమంలో

శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు మేకల శ్రీధర్ యాదవ్, గుంపుల ఓదెలు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, ఎం.కె యాదవ్, టి పి టి ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, మెండే లింగయ్య యాదవ్,అంబటి నరేష్ యాదవ్ ,గుండబోయిన వెంకన్న యాదవ్

మేకల పెద్ద కొమురయ్య యాదవ్, కొమ్మ చందు యాదవ్, మేకల గోపాలకృష్ణ యాదవ్ ,గుండబోయిన సదన్ యాదవ్, పున్నం యాదవ్, కావేటి మల్లేష్ యాదవ్ , ఓజ్జె రాజన్న యాదవ్, సతీష్ యాదవ్, ముస్కె శంకర్ యాదవ్, ముస్కె లక్ష్మణ్ యాదవ్, ఎల్క కొమురయ్య యాదవ్, మెండే పోశం యాదవ్,రాజం శ్రీనివాస్ యాదవ్, టిడిపి నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, కొండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- **మంత్రి సీతక్కకు తెలంగాణ రైతు సంఘం వినతిపత్రం**

**గోవిందరావుపేట, జూన్ 11(డి డి 9 వార్త)**



రైతులు ఎదుర్కొంటున్న భూ, సాగునీరు, విత్తనాల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన మెగా రైతు మేళాకు హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టం ద్వారా కాస్తు కబ్జాలో ఉన్న రైతులందరికీ పట్టాలు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకూ పట్టా అందలేదన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో మాదిరిగా రెవెన్యూ రికార్డుల్లో కాస్తు కబ్జా కాలమ్‌ను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. లక్నవరం చెరువులకు గోదావరి జలాలు అందించే చర్యలు చేపట్టాలని, లక్నవరం కాలువల లైనింగ్ పనులను చివరి ఆయకట్టు వరకు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం కేవలం ఎనిమిది రకాల సన్న ధాన్య విత్తనాలకే బోనస్ పరిమితం చేయడం రైతులకు నష్టదాయకమని పేర్కొన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించిన అనేక నూతన, అధిక దిగుబడినిచ్చే వరి రకాలకు కూడా బోనస్ వర్తింపజేసి గతంలో అమలులో ఉన్న 33 రకాల ధాన్యాలకు ప్రోత్సాహకాలు కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించి వారికి భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుండు రామస్వామి, కాప కోటేశ్వరరావు, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక ఓటరు జాబితా "సర్" లక్ష్యం

- **అర్హులైన ప్రతి పౌరుడికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయం**
- **మండల తహసీల్దార్ సిహెచ్ సుధాకర్**



**బోనకల్,జూన్11,(డీడీ9 వార్త):**

పారదర్శక ఓటరు జాబితానే సర్ లక్ష్యమని,అర్హులైన ప్రతి పౌరుడికీ ఓటు హకు కల్పించడమే ధ్యేయంగా, ఎలాంటి తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'(సర్) ప్రక్రియను చేపట్టినట్లు మండల తహసీల్దార్ సిహెచ్ సుధాకర్ వెల్లడించారు ,గురువారం స్థానిక రైతు వేదిక వద్ద బూత్ లెవెల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొనీ మాట్లాడుతు తరచూ వలసలు వెళ్లడం వల్ల ఒకే ఓటరు రెండుచోట్ల నమోదు కావడం,చనిపోయిన వారి పేర్లు జాబితాలోనే ఉండటం వంటి లోపాలను ఎన్నికల సంఘానికి లోబడి సరిదిద్దడమే తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడమే ఈ ప్రత్యేక డ్రైవ్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గూగులోత్ లక్ష్మణ్ నాయక్,ఆర్ఐ మైథిలి,సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్,ఏఎస్ఓ నజీర్,ఆయా బూత్ స్థాయిలా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**జూన్11 డిడి 9 వార్త వెంకటాపురం.**

మండల పరిధిలోని మొర్రవానిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మహిళా సమైక్య (VO) భవన నిర్మాణం కోసం స్థల కేటాయింపునకు తహసీల్దార్ ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు అకారణంగా రెవెన్యూ అధికారులు, సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శిపై దౌర్జన్యానికి పాల్పడుతూ, విధులకు ఆటంకం కల్పించారని సర్పంచ్ శ్యామల వినీత ఆరోపించారు. ఈ ఘటనను నిరసిస్తూ సర్పంచ్ ఆధ్వర్యంలో వందలాది గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కొందరు వ్యక్తులు కావాలని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కోసం నిర్మించే భవనాలకు ప్రభుత్వం కేటాయించిన భూముల్లోనే పనులు చేపడుతున్నారని, ఎవరి వ్యక్తిగత పట్టా భూములను ఆక్రమించడం లేదని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, గతంలో జరిగిన వివాదాలను మళ్లీ రగిలించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా పోలీసు, రెవెన్యూ అధికారులు చొరవ తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను, సర్పంచ్ శ్యామల వినీత, గ్రామస్తులు వాదం బుచ్చయ్య, వాదం శీను, బొల్లె వెంకట్రావు, బుల్లె కోటేష్, దేవుడు, మోహన్‌రావు, బొల్లె చంటి, మనేటి ధనలక్ష్మి, మేడిపల్లి ధనలక్ష్మి, గంగినబోయిన అరుణకుమారి, ఎక్కిళ్ల జానకమ్మ, బుల్లె శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో బ్లేడుతో గొంతు కోసుకొని యువకుడు ఆత్మహత్యయత్నం

**బోనకల్,జూన్11,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల పరిధిలో రావినూతల గ్రామానికి చెందిన తాళ్లూరు ప్రసాద్ (29) అనే యువకుడు గురువారం ఉదయం తాగిన మైకంలో బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు, సమాచారం తెలుసుకున్న స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అం దిం చ గా సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది కోట భానుసహాన్,తోటపల్లి రాజేష్ పూర్వ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్య సేవలు నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

